


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )





Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 213 | మంగళవారం 05- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695




# అరెస్ట్ చేయొచ్చు.. భయపడొద్దు

●ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్ ●కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించిందే● ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు -కేసీఆర్

**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కమిషన్ నివేదిక బయటకు వచ్చిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి వంటి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాళేశ్వరం అంశంపై పార్టీ తరఫున తీసుకోవాల్సిన భవిష్యత్ చర్యలపై చర్చించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలకు కేసీఆరే బాధ్యుడు..



●మేడిగడ్డ బ్యారేజ్ ప్లానింగ్, డిజైన్‌లో లోపాలు ●తుమ్మిడిహట్టిని వదిలి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం కేసీఆర్ నిర్ణయమే ● క్యాబినెట్ ఆమోదం లేకుండానే కాళేశ్వరం కాంట్రాక్టులు ●కాళేశ్వరం ప్రాజెక్టు రూ.84 వేల కోట్ల అప్పుతో నెరవేర్చినది వ్యర్థం - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తప్పుపట్టారు. సోషల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సామజిక బాధ్యతతో పనిచేసే వారిని గౌరవించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను అనవానించడం సబబు కాదని సూచించారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు.

## కవిత ఎవరో నాకు తెలియదు..

### మంత్రి కోమటిరెడ్డి



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



# ఇది రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం..

●తెలంగాణలో యూరియా సంక్షోభం, ఆగస్టులో 4 లక్షల టన్నుల కొరత అంచనా ●70 లక్షల రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు ●ఎరువుల దుకాణాల వద్ద రైతుల తడిసిమోసిన ఆశలు ●గతంలో కేసీఆర్ ప్రభుత్వం తీసిన ముందస్తు చర్యలు లేవు ●రాష్ట్రంలో యూరియా కొరతపై కేటీఆర్ ఫైర్

**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** వర్షాలు కురవడంతో రాష్ట్రంలో వరి నాట్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో ఎరువుల కోసం డిమాండ్ పెరుగుతోంది. అవసరమైన యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో యూరియా సంక్షోభం నెలకొంది. ఆగస్టు నెలలోనే సుమారు 4 లక్షల టన్నుల యూరియా కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించాల్సిన ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల కష్టాలతో రాజకీయం చేస్తున్నాయి. యూరియా కొరతకు కారణాలు చూపుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇరు ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి.

## కాళేశ్వరంపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కాళేశ్వరం అంశం కలకలం రేపుతోంది. సోమవారం కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం తెలంగాణ భవన్ వేదికగా కాళేశ్వరంపై ఆ పార్టీ నేత హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై బ్రీఫింగ్ ఇవ్వనున్నారు.

## బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం: కేంద్రం



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

## కవితకు షాక్ ఇచ్చిన కోర్టు

●బీసీ రిజర్వేషన్ల కోసం కవిత పోరాటం కొనసాగింపు హామీ ●"కోర్టును ధిక్కరించే ఉద్దేశం లేదు" - దీక్ష విరమిస్తున్నట్లు కవిత ప్రకటన ● బీసీ హక్కుల కోసం మళ్లీ ఉద్యమమే - ఎమ్మెల్సీ కవిత



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

## అసెంబ్లీకి కాళేశ్వరం కమిషన్ నివేదిక

### : సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు.

## కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుంది..

### జీవన్ రెడ్డి వార్నింగ్



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కక్ష పెంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని నిరాధారమైన నిందలు మోపుతున్నారని నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు.

# కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుంది.. జీవన్ రెడ్డి వార్నింగ్



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కక్ష పెంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని నిరాధారమైన నిందలు మోపుతున్నారని నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందే కుట్ర చేస్తు న్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్ని గుండంగా మారుతుందని ఆయన హెచ్చరించారు.

అది కాళేశ్వరం కమిషన్ కాదని.. కాంగ్రెస్ కక్ష సాధింపు మిషన్ అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆరేళ్ళ కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు నూరేళ్ళ కన్నీళ్లు తుడిచాయని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ అపర భగీరథ యత్నానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశానికే అన్నం పెట్టే అక్షయ పాత్ర లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు మహా జలశక్తి పీఠమని, దేశానికే మార్గదర్శకం చేసిన సాగునీటి పాఠమని, తెలంగాణ జాతికి విశ్వఖ్యాతి తెచ్చిన కీర్తి కిరీటమని జీవన్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ పనితీరుపై కాంగ్రెస్ ది ఓర్వలేని తనమని ఆయన విమర్శించారు.

చంద్రబాబు డైరెక్షన్ లో పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఓటుకునోటు కేసులో అరెస్టయి చిప్పకూడు తిన్నా ననే అక్కసుతో రగిలిపోతున్నారని జీవన్ రెడ్డి అన్నారు. తాను తప్పుచేసి జైలుకు పోయానన్న వాస్తవాన్ని గ్రహించకుండా గుడ్డిగా కేసీఆర్ పై పగ పెంచుకున్న రేవంత్.. కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని నిందలు మోపి అవినీతిని అంటగట్టే దుస్సహాసానికి పాల్పడ్డారని మండిపడ్డారు. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి లో దేశంలో కెల్లా అగ్రభాగాన నిలిపి కాళేశ్వరం ద్వారా కేసీఆర్ సాగునీటిని పారిస్తే, కాంగ్రెస్ విషం పారిస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత, అభివృద్ధి ప్రధాత, సంక్షేమ విధాత అని కొనియాడారు. దేశానికే పాలనా పాఠాలు నేర్పిన విజనరీ నేతగా కేసీఆర్ చరిత్రకెక్కారని పేర్కొన్నారు.

కేసీఆర్ లాంటి మహానేతను అరెస్టు చేసే దుస్సహాసమా? అని ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్ పై నిందలు మోపిన సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తు న్నారని, కేసీఆర్ జోలికొస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ తో గోక్కున్నవు.. నీకు ఉసురు తగులుతుంది, రాజకీయ భవిష్యత్ లేకుండా కాలగర్భంలో కలిసిపోతావు ఖబడ్దార్ అని జీవన్ రెడ్డి ముఖ్యమంత్రిని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం: కేంద్రం

మొదటి పేజీ తరువాయి

"కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం" అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.

# రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్‌ను ఎత్తేసేందుకు కేంద్రం అడ్డుపడుతోంది: పీసీసీ చీఫ్



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు.

బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు.

ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధనకై పన్నెండు వందల మంది నాయకులు ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు తెలిపారు. వాకిటి శ్రీహరి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు ట్రైన్ లోజర్నీ చేసినట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

# కాళేశ్వరంపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కాళేశ్వరం అంశం కలకలం రేపుతోంది. సోమవారం కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం తెలంగాణ భవన్ వేదికగా కాళేశ్వరంపై ఆ పార్టీ నేత హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై బ్రీఫింగ్ ఇవ్వనున్నారు.

కాగా, ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై మంత్రివర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం నియమించిన అధ్యయన కమిటీ.. 650 పేజీల కాళేశ్వరం నివేదికను 60 పేజీల సారాంశంగా తయారు చేసింది. కేబినెట్‌కు సమర్పించిన ఈ సంక్షిప్త నివేదికలో 32 సార్లు కేసీఆర్, 19 సార్లు హరీశ్‌రావు, 5 సార్లు ఈటల రాజేందర్ ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

# ఇది రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం..

మొదటి పేజీ తరువాయి

ఫలితంగా యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

గత ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. యూరియా, ఎరువుల కొరత రాకుండా కేసీఆర్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా 70 లక్షల మంది రైతులు రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పొలంలో ఉండాల్సిన రైతన్నలు ప్రభుత్వ నిర్వాకం కారణంగా నేడు ఎరువుల దుకాణాల ముందు ఎదురుచూపులు చూస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# అరెస్ట్ చేయొచ్చు..భయపడొద్దు

మొదటి పేజీ తరువాయి



సమావేశంలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్" అని వ్యాఖ్యానించారు. కమిషన్ నివేదిక ఊహించినట్లుగానే వచ్చిందని, దానిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

"కొంతమంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. అయితే భయపడవద్దు. ఇది రాజకీయ పన్నాగం తప్ప మరేం కాదు," అని కేసీఆర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును పనికిరాదని చెప్పేవారు అజ్ఞానులని విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని పార్టీగా బలంగా తిప్పికొట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణకు కలిగిన ప్రయోజనాలను ప్రజలకు విపులంగా వివరించాలని సూచించారు.

కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం పై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని చూసి తగిన వ్యూహం సిద్ధం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు.

# అసెంబ్లీకి కాళేశ్వరం కమిషన్ నివేదిక


మొదటి పేజీ తరువాయి

ఈ నివేదిక ప్రభుత్వం ఇచ్చింది కాదు: డిప్యూటీ సీఎం భట్టి

జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు.

# కవిత ఎవరో నాకు తెలియదు..


## మంత్రి కోమటిరెడ్డి



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. 'కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగింది అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం: రామచందర్‌రావు



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు.

"రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదు"అని రామచందర్‌రావు అన్నారు.

# సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు

మొదటి పేజీ తరువాయి

నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. 'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదట్నుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అని రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌తో తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయం ఆసక్తికరంగా మారింది.

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సోషల్ మీడియా జర్నలిస్టులపై మండిపడ్డారు. 'జర్నలిజం డెఫినేషన్ మారింది. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్న వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలి. ఈ రోజుల్లో మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే.. కొందరు ఏబీసీడీలు కూడా రాయలేరు. ఇటీవల నేను సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. వారు జర్నలిజం స్కూల్‌లో చదివారా?, లేదా ఓనమాలు మొత్తం అయినా వస్తాయా?.. రెండూ రావు. రోడ్ల మీద తిరిగేటోడు, ఎక్కువ తిట్లొచ్చినోడు జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయి. జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందలి వరుసలో కూర్చుంటారు. ఇంకా నమస్కారం పెడతలేవు, నన్ను చూసి ఇంకా తల వంచుకుంటలేవు అన్నట్లు చూస్తుంటాడు. స్టేజీ దిగి చెంపలు చెళ్లుమనిపించాలని నాకు అనిపిస్తది. కానీ పరిస్థితులు, హోదా నాకు అడ్డం వస్తుంది' అని సీఎం రేవంత్ వ్యాఖ్యలు చేశారు.


# కవితకు షాక్ ఇచ్చిన కోర్టు

**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు.

రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి.. గవర్నర్ వద్దకు పంపారు. ఈ బిల్లు ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు ఎదురు కాకుండా.. సీనియర్ న్యాయవాదుల సలహాను సైతం ఆయన స్వీకరించారు. అనంతరం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఈ బిల్లును పంపారు. అయితే ఈ బిల్లు ఆమోదం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆగస్ట్ 5వ తేదీన ధర్నా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. మరోవైపు ఈ బిల్లును ఆమోదించాలంటూ కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సోమవారం 72 గంటల దీక్షను తన అనుచరులతో కవిత చేపట్టారు. అయితే ఈ దీక్షకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె తన దీక్షను విరమించారు..

# కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలకు కేసీఆరే బాధ్యుడు..



**న్యూస్ డెస్క్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు.

"మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటుపై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది.

ఆ లేఖ వెనుక దురుద్దేశాలు

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు.

సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ పేర్కొంది"అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెబోయిన

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన వడ్డెబోయిన



**ఖమ్మం టౌన్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** పేద ప్రజల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డెబోయిన నరసింహారావు అన్నారు. ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ రిక్కా బజారుకు చెందిన జల్లా సావిత్రి కి రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వడ్డెబోయిన నరసింహారావు బాధితురాలు అయినటువంటి మహిళకు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సిఫారసుతో చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నగదు చెక్కును వడ్డెబోయిన నరసింహారావు అందజేసినారని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కడుబీదవాళ్లు, పేద ప్రజలు చికిత్స చేసుకోలేని పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో చికిత్సకు నోసుకుంటున్నారని అన్నారు. ఈ యొక్క ఘనత కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి గారికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, సెక్రెటరీ నాగిశెట్టి రాధాకృష్ణ, ప్రచార కార్యదర్శి అనిశెట్టి గిరి, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, ఎస్సీ నాయకులు గార్ల వెంకన్న, మూన్ టైలర్ అజీజ్, మరియు లబ్ధిదారులైన మహిళ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబనికి అండగా తుమ్మల



**ఖమ్మం టౌన్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణం ముస్తఫానగర్ వాస్తవ్యులు కొంగర సైదేశ్వర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వారి కుటుంబ సభ్యులు వైద్యసహాయం కోసం మన యువ నాయకులు డా, తుమ్మల యుగంధర్ ను సంప్రదించగా, వెంటనే స్పందించి హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి వారి వైద్య ఖర్చుల నిమిత్తం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి సిఫార్స్ చేయగా తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు ద్వారా విడుదలైన 4,50,000 ఎల్ ఓ సీ ని కొంగర సైదేశ్వర్ కుటుంబ సభ్యులకు అందించిన తుమ్మల యుగంధర్ వైద్య ఖర్చులు నిమిత్తం ఎల్ ఓ సీ 4,50,00 అందించినందుకు కొంగర సైదేశ్వర్ కుటుంబ సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, మన తుమ్మల యుగంధర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యానగర్ సమస్యలపై కమిషనర్ కు వినతి



**ఖమ్మం టౌన్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం నగరపాలక సంస్థ విద్యానగర్ లోని ఒకటి, రెండు, నాలుగు డివిజన్లలో నెలకొన్న సమస్యలపై ఈనాడు ప్రజాపాలన సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గారిని కాలనీవాసులు కలిసి ప్రాతినిధ్యం చేశారు. కాలనీలో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ అంతర్గత రోడ్ల నిర్మాణంగానీ, డ్రైనేజీ కాలువలు కానీ నిర్మించలేదని, చాలా ఇళ్లకు మిషన్ భగీరథ మంచినీరు సరఫరా కావడం లేదని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక అపరిశుభ్ర వాతావరణంతో మురుగునీరు దోమలతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని, అవసరమైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేయాలని, రోడ్లకు నెంబర్లను కేటాయించి బోర్డులు పెట్టించాలని, వీధి కుక్కల బెడదను నివారించాలని తదితర సమస్యలపై కమిషనర్ కి ప్రాతినిధ్యం చేయగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు. విద్యానగర్ కు కొన్ని రోడ్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, అదేవిధంగా మరో 400 మీటర్ల రోడ్డు, డ్రైనేజీ మంజూరు చేస్తామని, రోడ్డు నెంబర్లు కేటాయించి బోర్డులు పెట్టిస్తామని, సిటిజన్ బడ్డీ యాప్ లో విద్యానగర్ పేరు చేరుస్తామని తెలిపారు. దశలవారీగా కాలనీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో పాల్గొన్న అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వర్క్ ఇన్స్పెక్టర్లకు దీనిపై తగిన సూచనలు ఇచ్చి పరిష్కరించమని ఆదేశాలు ఇచ్చారు. విద్యా నగర్ సర్వే రిపోర్ట్, కాలనీ ఫోటోలు ఆసక్తిగా చూసారు. ఈరోజు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు, ఉపాధ్యాయులు జీవీ నాగ మల్లేశ్వర రావు, సుగ్గల శంకర్రావు, జాలాది లెనిన్, షేక్ రబ్బానీ, వసుంధర, బండి నాగేంద్ర, దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పద్మ, అంగోత్ రమేష్, నవీన్, రామకృష్ణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బీజేపీ పటిష్టతే లక్ష్యం

**▶▶ ప్రతి కార్యకర్త తన బాధ్యత నెరవేర్చాలి ▶▶ గ్రామ అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం ▶▶ రాష్ట్రం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు ▶▶ కాంగ్రెస్ పాలన శూన్యంగా మారింది ▶▶ బీజేపీ అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లండి ▶▶ స్థానిక సంస్థలన్నీ మన చేతిలోకి రావాలి**



**వైరా టౌన్, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** గ్రామ స్థాయిలో భారతీయ జనతా పార్టీని పటిష్టం చేయడం ప్రతి కార్యకర్తదే బాధ్యతగా భావించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని వైరా మండల పరిధిలోని కొండకోడిమ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో సమావేశమై, పార్టీ బలోపేతానికి మార్గదర్శకత్వం అందించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలుపంచుకోలేదని, కేంద్రం నుంచి వచ్చిన నిధుల ద్వారానే గ్రామాభివృద్ధి జరుగుతోందని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై శూన్య శ్రద్ధ కనబరుస్తోందని, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా తమ స్వప్రయోజనాలకే పరిమితమై ఉన్నారని మండిపడ్డారు. "టీఆర్ఎస్ పాలనపై పదేళ్లలో ప్రజలు విరక్తి చెందారు.కానీ కాంగ్రెస్ పాలనకు ఏడాదిలోనే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని విమర్శించారు. గ్రామాభివృద్ధిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న బీజేపీ కేంద్ర పథకాల ద్వారా ఎంతో పనిచేస్తోంది. ఈ విషయాలను ప్రజల



దృష్టికి తీసుకెళ్లాలన్నదే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలి" అని చెప్పారు. "ప్రతి గ్రామంలో మా అభ్యర్థి గెలవాలి. స్థానిక సంస్థలన్నీ మనవే కావాలి. జడ్పీటీసీ స్థాయి వరకూ మన అభ్యర్థులే నిలబడాలి. కార్యకర్తలు శక్తివంతంగా పనిచేస్తే విజయం మనదే" అని ఉత్తేజభరితంగా సూచనలు చేశారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. పలు వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజల మద్దతును కోరారు. "భారత్ మాతాకీ జై", "బీజేపీ అభివృద్ధికి ఓటు వేసి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు వినిపించాయి. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో పూజలు నిర్వహించిన పెద్దిరెడ్డి, స్థానికుడు కొప్పుల వెంకటకృష్ణ ఇంటి వద్ద గోమాతకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు దేవకీ వాసుదేవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తడుపునూరి రవీందర్, ఈదుల భద్రం,మండల అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్, తొండపు సైదేశ్వరరావు, చింత నిప్పు రామారావు, దుద్దుకూరి కార్తీక్ దొంతుబోయిన నరసింహారావు, నోముల దుర్గ ప్రసాద్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచి రాజకీయ మార్పు పునాది!

## బీజేపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**ఖమ్మం బ్యూరో, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్‌కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం" అన్నారు. అదేలా ఉండగా "బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారు" అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. "ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్‌లో 'మహా సంపర్క్అభియాన్' సమావేశాలు నిర్వహించనున్నాం. మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి," అన్నారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం. గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు. హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం" అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకీ వాసుదేవరావు, ఇవి రమేష్, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహారావు, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా



**హైదరాబాద్ బ్యూరో, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

## గ్రానైట్ పరిశ్రమను కాపాడాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, 04 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చడి చప్పుడు లేకుండా గ్రానైట్ పరిశ్రమ పై భారీగా పెంచిన రాయల్టీని, పర్మిట్ ఫీజులను వెంటనే ఉపసమించుకోవాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విడిపోయిన ఖమ్మం జిల్లా లో గ్రానైట్ తప్ప చెప్పుకోదగిన పరిశ్రమ ఒకటి కూడా లేదన్నారు, మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తీవ్ర సంక్షోభంలో ఉన్న పరిశ్రమపై, ప్రభుత్వ నిర్ణయం గ్రానైట్ పరిశ్రమను చావు దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. క్యూబిక్ మీటర్ రాయిపై 700 రూ. పర్మిట్ ఫీజు 80శాతం, పర్మిట్ సి పేరుతో 40శాతం పన్నులు పెంచడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆర్టీసీ, సింగరేణి, కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమను ప్రోత్సహించటం పోయి, దానిని దెబ్బతీసే చర్యలకు పాల్పడటం ఖమ్మం జిల్లాకు, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల నియోజకవర్గాల లోనే గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయని వాటి సాధక బాధలు వారికి తెలుస అన్నారు. ఈ ముగ్గురు మంత్రులు కూడా వివిధ సందర్భం లలో గ్రానైట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారా లలో పాల్గొని, పన్నులు తగ్గిస్తామని ఇచ్చిన హామీలు మర్చిపోయి, గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసే చర్యలు జిల్లా అభివృద్ధికి ఎలా దోహదపడతాయని ప్రశ్నించారు. క్యాబినెట్లో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రులు జోక్యం చేసుకోని,పెంచిన పన్నులను ఉపసంహరించాలని నున్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

